జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## ఖమ్మం

ఆదివారం | 13 | జులై | 2025 ◆ పేజీలు : 4

## ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- ఖమ్మం వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యకరమైన, ప్రజలకు ఉపయోగపడే మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి

మిగతా 2 లో...



## రైతులు ఆదాయం వచ్చే
# పంటల సాగుపై దృష్టిసారించాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- నాణ్యమైన పామాయిల్ మొక్కలను మాత్రమే రైతులు నాటేలా చర్యలు
- నవంబర్ నాటికి పామాయిల్ ఫ్యాక్టరీ ప్రారంభించాలి
- పామాయిల్ సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవసరమైన భూసేకరణ పూర్తి చేయాలి
- జిల్లాలో వక్క తోట సాగుకు ప్రయోగాత్మకంగా చర్యలు
- కొణిజెర్ల మండలం అంజ నాపురంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, ప్రజా జ్యోతి:** రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రివర్యులు,శనివారం కొణిజెర్ల మండలం,అంజనాపురం గ్రామంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ డ్రైవ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి పాల్గొన్నారు.ఆయిల్ పామ్ మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతుల సందేహాలను శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వి. ప్రసాద్ నివృత్తి చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు డ్రిప్ సౌకర్యం త్వరితగతిన ఏర్పాటు చేయాలని,ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను వివరిస్తూ పంట విస్తీర్ణం పెరిగేలా

మిగతా 2 లో...



## అన్నదాతలకు బాసటగా మంత్రి తుమ్మల

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాల పరవళ్ళు
- సాగునీరు లేక ఎండుతున్న పంటలు
- సాగర్ నీటి విడుదలకు కొంతమేర ఆలస్యం
- సీతారామ ప్రాజెక్టు నుంచి నీరు విడుదలకు మంత్రి ఆదేశం
- మంత్రి ఉత్తమ్ తో మాట్లాడిన మంత్రి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక రెండు జిల్లాల కలెక్టర్లకు నీటి విడుదలకు కీలక ఆదేశాలు మంత్రి తుమ్మలకు జేజేలు పలుకుతున్న రైతులు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు బాసటగా నిలుస్తున్నారు. శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లా సీతారామ ప్రాజెక్ట్ ద్వారా బిజీ కొత్తూరు వద్ద మొదటి పంపు నుంచి సాగర్ ఆయకట్టుకు నీరు విడుదల చేయించారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాగునీరు అందక నారుమల్లు, పొలాలకు ఎండి పోతున్న తరుణంలో పంటలకు గోదావరి నీరు విడుదల చేయించి రైతన్నలకు కొండంత

మిగతా 2 లో...

## ఆనాడు బిఆర్ఎస్ శిలాఫలకాల కే పరిమితం... అభివృద్ధిలో నిల్..... ఎమ్మెల్యే రాగమయి.

- మార్నింగ్ వాక్ తో సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే.
- లబ్ధిదారులకు ఇందిరమ్మ మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే.

**సత్తుపల్లి జూలై12(ప్రజా జ్యోతి):** పదేళ్లు పరిపాలించిన బి.ఆర్.ఎస్ పార్టీ శిలాఫలకాలకే పరిమితమైందని, అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. శనివారం పట్టణంలోని

మిగతా 2 లో...





## అదుపు తప్పి... విద్యుత్ స్థంభం ను డీకొట్టిన కారు..

- తీగలు తెగి పడటంతో పరుగులు తీసిన స్థానికులు
- ప్రమాదంలో ముగ్గురు కు తీవ్ర గాయాలు...

**నేలకొండపల్లి, జులై 12, ప్రజాజ్యోతి :** కారు అదుపు తప్పి విద్యుత్ స్థంభం ను డీకొట్టింది. తీగలు తెగి పడటంతో స్థానికులు పరుగులు తీశారు... ఈ ప్రమాదంలో చిన్నారితో పాటు ముగ్గురు కు తీవ్ర గాయాలై య్యాయి. స్థానికుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నా యి. నేలకొండపల్లి మండలం లోని మండ్రాజుపల్లి కి చెందిన పానుగోతు ఉపేందర్ కూసు మంచి మండలంలోని

మిగతా 2 లో...

# ఆరోగ్యకరమైన మొక్కలు పెంచడం లక్ష్యంగా చర్యలు


(మొదటి పేజీ తరువాయి...)

శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,నగర మేయర్ పునుకొల్లు నీరజ,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ విక్రమ్ సింగ్ లతో కలిసి శనివారం, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధి 8వ డివిజన్ వై.ఎస్సార్ నగర్ లో వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని 2 ఎకరాల స్థలంలో ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటిన మొక్కలకు రెగ్యులర్ గా వాటరింగ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖమ్మం నగరంలో రోడ్డు కిరువైపులా,డివైడర్ల వద్ద మొక్కలు నాటేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.రోడ్డు విస్తరణ పనులు చేసే సమయంలో చెట్లను తరలించే టెక్నాలజీ వినియోగించాలని అన్నారు. ప్రజలకు,వాతావరణానికి ఉపయోగపడని మొక్కలు గతంలో నాటే వారని,నేడు ప్రజలకు, రైతులకు ఉపయోగపడే విధంగా మోడల్ ప్లాంటేషన్ లో పంటనిచ్చే ఆర్కానట్ (వక్క) మొక్కలు నాటుతున్నామని అన్నారు.రోడ్డు మీడియన్ లలో వేసిన కోనోకార్పస్ మొక్కల వల్ల ఆరోగ్యానికి ఇబ్బందని వస్తున్న వార్తల దృష్ట్యా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో పూర్తి స్థాయిలో తొలగించామని, వీటి స్థానంలో మహాగని, ఆర్కానట్ మొక్కలు నాటేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు,కార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు,అటవీ,సంబంధిత శాఖల అధికారులు, లక్కీ కిడ్స్ స్కూల్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆనాడు బిఆర్ఎస్ శిలాఫలకాల కే పరిమితం... అభివృద్ధిలో నిల్

(మొదటి పేజీ తరువాయి...)

ఒకటో వార్డులో మార్నింగ్ వాక్ లో ప్రజల ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకొని, మీకు ఏమేమి అవసరం, ఏమీ లోటు ఉన్నది,ఏమి కావాలి ఇంటింటికి తిరుగుతూ వారితో మాట్లాడుతూ సమస్యలను అప్పటికప్పుడే అధికారుల దృష్టికి తీసుకెళ్లే పరిష్కరించే విధంగా మార్నింగ్ వాక్ చేశారు. వార్డులో గల నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒకటో వార్డు ఏమాత్రం అభివృద్ధికి నోచుకోలేదని,బి ఆర్ ఎస్ పార్టీ శిలాఫలకాల తో మొదట ర్యాంకు ఉందని, అభివృద్ధికి జీరో స్థాయిలో ఉందని కేవలం పేపర్లో వార్తల్లో మాత్రమే వచ్చిందని తెలియజేశారు. ప్రజలకు ఇష్టమైన పార్టీ కాంగ్రెస్ పార్టీ, ఏర్పడిన రెండు సంవత్సరాల లోపు నిరుపేదలకు ప్రతి గడపగడపకు సంక్షేమ అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏ ప్రభుత్వం అయినా వచ్చిన రెండు సంవత్సరాలలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసిందంటే అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని అన్నారు. ప్రజలకు ఏ లోటు లేకుండా అందుబాటులో ఉంటూ,వారి స్థితి గతులను తెలుసుకొని వారి దగ్గరికి వెళ్లి సమస్యలు పరిష్కరిస్తున్నానని అన్నారు. గత మున్సిపల్ కాలంలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకున్న నాథుడే కరువయ్యాడని, ప్రస్తుతం ప్రతి గడపగడపకు వెళ్లి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తున్నానని అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఉన్న సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిల సహాయ సహకారాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి,సంక్షేమంతో ముందుకు నడిపిస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు. 23వ వార్డులోని సమస్యలను పరిశీలించి కచ్చితంగా వారికి పరిష్కారం చూపుతానని,ఎంతో మెజారిటీ నాకు చూపించి, గెలిపించిన ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను 16,21 వార్డుల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. తొలి విడతలో సత్తుపల్లి నియోజకవర్గానికి అత్యధిక ఇండ్లు మంజూరు చేసైనామని,అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాన్ని అందించే బాధ్యత నాది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ,వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,చల్లగుండ్ల నరసింహారావు,గాదె చెన్నారావు, తోట సుజలా రాణి,మందపాటి పద్మజ్యోతి, కంటే నాగలక్ష్మి, నాగుల్ మీరా, గఫర్,కమల్ పాషా, దూదిపాళ్ల రాంబాబు, ఆంగోతు రామారావు,షరీఫ్, రఫీ యునిస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,అధికారులు ఉన్నారు.



# రైతులు ఆదాయం వచ్చే పంటల సాగుపై దృష్టి సారించాలి

(మొదటి పేజీ తరువాయి...)

అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ మొక్కలు నాటే సమయంలో తప్పనిసరిగా గుంతలు 2 ఫీట్ల వరకు తవ్వాలని అన్నారు.ఆయిల్ పామ్ మొక్కల నర్సరీ నుంచి నాణ్యమైన మొక్కలను మాత్రమే రైతులకు అందించాలని,నర్సరీలో ఉన్న లోపాలను పూర్తి స్థాయిలో తొలగించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. పామాయిల్ మొక్కల నాణ్యతను వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని సూచించారు.పామాయిల్ ఫ్యాక్టరీ నవంబర్ నాటికి ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రారంభించాలని, ఆ దిశగా పనులు పూర్తి చేయాలని అన్నారు.రిఫైనరీ పనులు కూడా స్థానికంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు.ఫ్యాక్టరీ త్వరగా ఏర్పాటు చేయడం వల్ల స్థానికంగా ఉపాధి లభించడంతో పాటు ప్రభుత్వానికి, రైతులకు ఆదాయం అధికంగా లభిస్తుందని అన్నారు.సీడ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కూడా ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారాలు అందిస్తామని అన్నారు. దేశంలో ఎక్కడా సీడ్ ఫ్యాక్టరీ లేదని, మన దగ్గర ఏర్పాటు చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి దావోస్ లో ఒప్పందం చేసుకున్నారని,అవసరమైన భూమి రైతులకు ఎటువంటి నష్టం లేకుండా సేకరించేలా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.మన దగ్గర రెండు,మూడు ఎకరాలలో పామాయిల్ పంట సాగు చేస్తే మల్టీ నేషనల్ కంపెనీలో పని చేస్తే లభించే ఆదాయం కంటే ఎక్కువ సంపాదించే ఆస్కారం ఉంటుందని అన్నారు. ఆధునిక సాంకేతిక వినియోగిస్తూ పామాయిల్ దిగుబడి పెరిగేలా చూడాలని అన్నారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా వక్క మొక్కలు నాటామని అన్నారు. మన దగ్గర పొలాలలో వక్క తోటలు పండించడానికి ప్రయోగాత్మకంగా చర్యలు తీసుకున్నామని అన్నారు. రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 నెలల కాలంలో లక్షా ఐదు వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశామని అన్నారు.మే నెలలో కురిసిన వర్షాలతో కొంత మంది రైతులు పంట సాగు ప్రారంభించారని, ప్రస్తుతం వారికి ఇబ్బంది కలగకుండా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి జలాలను నాగార్జున సాగర్ ఆయకట్టుకు సరఫరా చేసేందుకు నిర్ణయించి నేడు విడుదల చేశామని అన్నారు.రైతులు వరి కు ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని అన్నారు. ప్రస్తుతం తాను వక్క తోట సాగు చేస్తున్నానని, ఈ పంట 60 సంవత్సరాల పాటు దిగుబడి ఇస్తుందని, తన సాగు బాగా జరిగితే మిగిలిన రైతులకు కూడా ఈ పంట విస్తరించేలా ప్రభుత్వం నుంచి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నేడు జరిగిన పామాయిల్ ప్లాంటేషన్ కార్యక్రమం విజ్ఞాన వేదికగా ఉపయోగపడిందని అన్నారు. పామాయిల్ పంట సాగు సంబంధించి చేసే పొరపాట్లు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి క్లుప్తంగా వీడియోలు తయారు చేసి వాట్సప్,యూట్యూబ్ ద్వారా అవగాహన కల్పించాలని అన్నారు.పామాయిల్ పంటకు ఖమ్మం జిల్లా పెట్టింది పేరని, ప్రస్తుత వానాకాలం సీజన్ లో 7500 ఎకరాలలో పామాయిల్ పంట విస్తరణ లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటి వరకు 4 వేల ఎకరాల్లో పామాయిల్ పంట విస్తీర్ణం చేశామని, మరో 3 వేల ఎకరాల్లో పంట విస్తీర్ణకు హార్టికల్చర్,వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్న వారి ఇబ్బందులను మంత్రి ఆదేశాలు మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఆదాయం పెంచే పంటల వైపు రైతులు దృష్టి సారించాలని,మన దగ్గర ఆదర్శవంతమైన రైతులు ఉన్నారని, మంచి పంటల సాగుకు మనం ముందుంటూ ఇతర ప్రాంతాలకు ఆదర్శవంతంగా ఉండాలని, పామాయిల్ సాగులో రైతులకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం అందిస్తామని చెప్పారు.కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులు నమ్మకంతో పామాయిల్ పంట సాగు చేస్తున్నారని, చిన్నకారు రైతులకు నాణ్యమైన మొక్కలను అందించాలని, రైతులు నష్టపోకుండా చూసుకోవాలని, క్షేత్ర స్థాయిలో రైతులకు అధికారులు అందుబాటులో ఉండాలని అన్నారు.రైతులకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి ఫ్యాక్టరీ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు.ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమైన సహాయ,సహకారాలు పూర్తి స్థాయిలో అందిస్తామని, ఇప్పటికే 18 సంవత్సరాలు గడిచిందని,ఫ్యాక్టరీ ప్రారంభం ఇంకా ఆలస్యం చేయవద్దని ఎమ్మెల్యే అన్నారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ మంత్రి ప్రోత్సాహంతో తాను కూడా 25 ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు చేయడం జరిగిందని అన్నారు. ఆయిల్ పామ్ పంట పై అవగాహన కార్యక్రమాలు రెగ్యులర్ గా పెట్టాలని అన్నారు.తిరుమలాయపాలెం మండలంలో రైతులు పామాయిల్ వైపు ఆసక్తి చూపుతున్నారని, ఆ ప్రాంతానికి నాగార్జున సాగర్, భక్త రాందాసు నుంచి సాగు నీళ్ళు వస్తాయని,సీతారామ ప్రాజెక్టు కూడా లింక్ అవుతుందని పుష్కలంగా నీరు అందుబాటులో ఉంటుందని, ఇక్కడ పెద్ద ఎత్తున పామ్ ఆయిల్ పంటలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు.పామాయిల్ పంట సాగు సబ్సిడీ విడుదల, డ్రిప్ ఏర్పాటుకు ఎటువంటి లిమిట్ పెట్టకుండా ఉండాలని అన్నారు. 5 ఎకరాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో కూడా ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహకాలు అందించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, కొణిజర్ల మండల తహసీల్దార్ అరుణ, విద్యుత శాఖ అధికారులు,సంబంధిత శాఖ అధికారులు,శాస్త్రవేత్త డాక్టర్ ఎన్.వి. ప్రసాద్,గోద్రెజ్ అగ్రోవెట్ ప్రతినిధులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు,ప్రజాప్రతినిధులు,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి...విద్యుత్ స్థంభం ను డీకొట్టిన కారు..

(మొదటి పేజీ తరువాయి...)

గట్టుసింగారం నుంచి కారులో శనివారం ఇంటికి వస్తున్నారు. మండలం ` లోని రాజేశ్వరపురం వద్దకు రాగానే... ఎదురుగా గేదె వస్తుండటంతో కారు ను తప్పించే క్రమంలో విద్యుత్ స్థంభం ను ఢీకొట్టాడు. దీంతో స్థంభం.విరిగింది. విద్యుత్ తీగలు తెగి పడటంతో ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. తీగలు తగులుతాయని స్థానికులు పరుగులు పెట్టారు. ఈ ప్రమాదంలో పానుగోతు ఉపేందర్, మురళీనాయక్ లతో పాట జయంత్కుమార్ (7) అనే చిన్నారి కి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికులు నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు. ఈ ప్రమాదం జరిగిన ప్రదేశంలో సాగర్ ప్రధాన కాలువ ఉంది...రెప్పపాటు లో పెను ప్రమాదం తప్పింది..అదే మాదిరిగా విద్యుత్ తీగలు తెగి పడటం తో స్థానికులకు ఎలాంటి అపాయం జరగకపోవటంతో ఊపిరిపీల్చుకున్నారు.

# అన్నదాతలకు బాసటగా మంత్రి తుమ్మల

(మొదటి పేజీ తరువాయి...)

భరోసాగా నిలిచారు.రైతుల ప్రజాప్రతినిధుల విజ్ఞప్తితో జిల్లాలో వర్షాలు సకాలం లో పడక సాగు నీరు లేక పంటలు ఎండి పోతున్నాయని రైతులు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల విజ్ఞప్తితో రంగంలోకి దిగిన మంత్రి తుమ్మల రైతాంగాన్ని ఆదుకునేందుకు గోదావరి జలాలు విడుదల చేయాలని నిర్ణయించారు. నిర్ణయమే తరువాయిగా సీతారామ ప్రాజెక్టు నుంచి నీటినీ ఉమ్మడి ఖమ్మంలోని జిల్లా నాగార్జునసాగర్ ఆయ కట్టుకు విడుదలపై నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి,కలెక్టర్లతో తుమ్మల మాట్లాడారు.ప్రస్తుతం వర్షా లు లేక, సాగర్ నీరు రాక వరి నారుమళ్లు, పొలాలు ఎండిపోతున్నాయని నాగార్జున సాగర్ నుంచి నీటి విడుదల ఆలస్యమవుతోందని, సీతారామ ప్రాజెక్టు నుంచి విడుదలకు నిర్ణయం తీసుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ కు మంత్రి తుమ్మల సూచించారు. వెనువెంటనే విద్యుత్ శాఖ అధికారులు,ఖమ్మం, భద్రాద్రి జిల్లా కలెక్టర్లతోనూ మం త్రి తుమ్మల మాట్లాడారు. రైతంగ అవసరాలు దృష్ట్యా రైతులను ఆదుకునేందుకు తక్షణమే నీటి విడుదలకు కాం గ్రెస్ సర్కార్ నిర్ణయం తీసుకుంది.పంటలకు ఊపిరి పోసిన మంత్రి తుమ్మల ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు పరిధిలో వైరా, సత్తుపల్లి,వర్షదారం మీద ఆధారపడిన అశ్వరావుపేట, కొత్తగూడెం ,పినపాక నియోజకవర్గాల పరిధిలోని లక్షలాది ఎకరాలకు గోదావరి జలాలు అందించి రైతులకు మంత్రి తుమ్మల ఊపిరి పోశారు. లక్షలాది ఎకరాలలో పంటలు సాగు చేసి,నారుమల్లు పోసి వర్షాలు, సాగర జలా ల కోసం చూస్తున్న రైతులకు సాగర్ నీరు కొంత ఆలస్యం అయ్యే అవకాశం ఉన్న నేపద్యంలో రైతులు ఆందోళన చెందారు. మంత్రి తుమ్మలకు సమస్యను వివరించారు. నీరు లేకుంటే పంటలు నిలువునా ఎండిపోతాయని తమ ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్పందించిన మంత్రి తుమ్మల ఆయకట్టు పరిధిలో రైతులకు నీరు అందించి ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. చెప్పిన వెంటనే ప్రభుత్వ పెద్దలతో మాట్లాడి నీరు విడుదల చేయించి రైతన్నల ఆప్తమిత్రుడిగా చెరగని ముద్ర వేశారు. మంత్రి తుమ్మల అనూహ్య నిర్ణయంతో అన్నదాతలు ఊపిరి పీల్చుకున్నారు. మంత్రి చేసిన కృషికి మంత్రి తుమ్మలకు రైతన్నలు జేజేలు పలుకుతున్నారు.జిల్లా సస్యశ్యామ లమే తుమ్మల లక్ష్యం ఉమ్మడి ఖమ్మం జిల్లాను సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా మంత్రి తుమ్మల కీలక అడుగులు వేస్తున్నారు. సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ , సీతమ్మ సాగర్ లతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి జలాలు తీసుకొచ్చేం దుకు విశేషకృషి చేశారు. సీతారామ ప్రాజెక్టు ఆది నుంచి పూర్తి చేసేలా అహర్నిశలు శ్రమించారు. అన్నదాతలు ఇబ్బందుల్లో ఉన్నారనే మాట వినగానే ప్రభుత్వం యంత్రాంగాన్ని మొత్తం కదిలించి రైతులకు నిరంధించేలా చొరవ చూపారు.

# మనం చేసే పని.... పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలి : మంత్రి తుమ్మల

- రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలి ...మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- కె.వి. బంజర లో కోటి 30 లక్షల అంచనాతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్ అనుదీప్





**రఘునాథపాలెం ప్రజా జ్యోతి :** గ్రామంలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, శనివారం రఘునాథపాలెం మండలం కె.వి. బంజరలో కెవి బంజర నుండి క్రొత్త తండా క్రాస్ రోడ్డు వరకు ఎస్.టి.ఎస్.డి.ఎఫ్. నిధులు ఒక కోటి 30 లక్షల అంచనాతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి శంకుస్థాపన చేశారు.ఈసందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ. గ్రామంలో చేపట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని, మనం చేసే పని పది కాలాలపాటు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను గ్రామ ప్రజలు పర్యవేక్షించాలని అన్నారు.నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిందని అన్నారు. గ్రామంలో గుడిసెల్లో ఉంటున్న నిరుపేదలను ఎంపిక చేసి వారికి 5 లక్షల రూపాయల సహాయం అందించి సొంత ఇళ్ళు నిర్మాణం చేసే విధంగా అర్హులందరికి దశల వారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ఆకస్మిక సందర్శన

- అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు





**తిరుమలాయపాలెం, జూలై 12, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం పోలీస్ స్టేషన్ ను అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు అకస్మికంగా సంద ర్శించి తనిఖీ చేశారు. శనివారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్నఆయన పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివేదిక లు, విచారణ లో వున్న కేసులు, చార్జిషీట్, ఫంక్షనల్ వర్టికల్స్, 5యస్ అమ లు, హెచ్ ఆర్ ఎం ఎస్, సీసీటీఎన్ఎస్, జనరల్ డైరీ రికార్డులు, హిస్టరీ షీట్స్, కేసుల్లో వున్న వాహనాలను పరిశీలించారు. రిసెప్షన్, పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లాడారు. స్టేషన్ హౌస్ మేనేజ్మెంట్, పోలీస్ స్టేషన్ సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు తదితర అంశాలను పరిశీలించారు. అక్రమ రవాణా కట్టడికి విధిగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాల నివారణ కు డ్రంకన్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు.

## తల్లాడ సర్పంచ్ బరిలో షేక్. మెహరాజ్..?



**తల్లాడ, జులై 12 (ప్రజా జ్యోతి):** తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ ఎన్నికల బరిలో తల్లాడకు చెందిన ముస్లిం మైనార్టీ నాయకులు, ప్రజా కలం ఖమ్మం జిల్లా స్టాపర్ షేక్. మెహరాజ్ (రోబో) ఉండనున్నారు. రాష్ట్రంలో బీసీ జనాభా ప్రాతిపదికన స్థానిక సంస్థల ఎన్నికల్లో 41% రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు తల్లాడ గ్రామపంచాయతీ సర్పంచ్ బిసి రిజర్వేషన్ అయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ నేప థ్యంలో బీసీ మైనార్టీ వర్గానికి చెందిన రోబో సర్పంచ్ బరిలో ఉండేందుకు సిద్ధ మవుతున్నాడు. ఈ మేరకు తన వర్గానికి సమాచారం అందించారు. గతంలో జనరల్, ఎస్సీ, ఎస్టీ సర్పంచులు విజయం సాధించారు. ఈసారి బిసి సామా జిక వర్గానికి చెందిన వారితో పాటు ముస్లిం నాయకులు కలిస్తే గెలుపు తనదే అవుతుందని భావించి ఎన్నికల్లో పోటీ చేస్తానని రోబో ప్రకటించారు.

## ఖమ్మం నగరపాలక సంస్థ వీధిలైట్ల మరమ్మత్తులు అభివృద్ధిపై కీలక చర్యలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ప్రజల సౌకర్యార్థం, రాత్రి సమయాల్లో రవాణా సౌలభ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకొని,అవసరమైన ప్రదేశాల్లో వీధిలైట్ల మరమ్మత్తు, కొత్త లైట్ల ఏర్పాటు వేగవంతం చేసింది.ఈ నేపథ్యంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతానికి అత్యవసరంగా మరమ్మత్తు అవసరమున్న వీధిలైట్లకు సంబంధించి రూ. 7 లక్షలతో టెండర్‌ను పిలవడం జరిగింది.దీంతో ప్రజలకు అవసరమైన ప్రాంతాల్లో వెలుతురు అందే విధంగా చర్యలు చేపడుతుంది.అలాగే, నగరపాలక సంస్థ అన్ని డివిజన్లలో సర్వే నిర్వహించి అత్యవసరంగా 900 నూతన వీధిలైట్లను తెప్పించి, లైట్లు లేని ప్రాంతాల్లో అమర్చే ఏర్పాట్లు చేయడం జరుగుతుంది.ఇప్పటివరకు లేని ప్రకాశ్ నగర్ బ్రిడ్జి పై లైటింగ్ కోసం R&B మరియు మున్సిపల్ ఇంజినీరింగ్ విభాగాలు కలిసి సమన్వయం చేసుకొని రూ.16.5 లక్షలతో టెండర్‌ను పిలవడం జరిగింది.ఇది నగర ప్రజలకు మరింత మెరుగైన వాతావరణాన్ని కల్పించే దిశగా, శాశ్వత పరిష్కారాలు అందించేందుకు మున్సిపల్ శాఖ తీసుకున్న ముఖ్యమైన ముందడుగు.చర్యలు చేపట్టడం జరిగింది.

## త్రివేణిలో ఘనంగా జరిగిన ఎన్నికల ప్రక్రియ, ఇన్వెస్టర్ సెర్మని



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో శనివారం హౌస్ ఎలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను నాలుగు రంగుల పేర్లతో అనగా చత్రపతి శివాజీ బ్లూ హౌస్,రాజరాజ నరేంద్ర గ్రీన్ హౌస్,శ్రీ కృష్ణదేవరాయ రెడ్హౌస్,గణపతి దేవా ఎల్లో హౌస్ లాగా విభజిస్తారని ఈ ఈ హౌస్లలో ఉన్న విద్యార్థిని విద్యార్థుల హౌస్ లకు సంబంధించి లీడర్స్ ,కో – లీడర్స్, ట్రెజరర్ మొదలైన బాధ్యతలను నిర్వర్తించడానికి తమ తోటి విద్యార్థుల నుండి ఎంపిక చేసుకుంటారు. ఈ ఎంపిక ప్రక్రియ మాక్ పోలింగ్ లాగా నిర్వహిస్తామని ఇందులో ఆయా బాధ్యతలను స్వీకరించడానికి ముందుకు వచ్చిన విద్యార్థినీ,విద్యార్థుల చేత ముందుగా నామినేషన్ ప్రక్రియ ఆ తర్వాత ఎన్నికల గుర్తు కేటాయింపు ఆపైన ప్రచారం ఇది పూర్తయిన తర్వాత ఎన్నికల ప్రక్రియ ఈ రకంగా ఒక ఎన్నిక ఏ విధంగా జరుగుతుందో విద్యార్థుల్లో అవగాహన తీసుకొస్తామని అన్నారు. ఎన్నికైన విద్యార్థు లు తమ తమ బాధ్యతల్లో సంవత్సరమంతా కొనసాగుతారని అన్నారు.ఎన్నికల్లో గెలుపొందిన విద్యార్థులకు ఇన్వెస్టర్ సెర్మనీ ద్వారా వారి వారి బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూ ఈ ప్రక్రియ ఎన్నికల ప్రక్రియను పోలి ఉండడం మూలంగా విద్యార్థిని విద్యార్థులు ఎన్నికల ప్రక్రియ పట్ల అవగాహన పెంచుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా,ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## హద్దులు తేలక... పంచాయతీ

- పోలీసుల రంగ ప్రవేశం... తాత్కాలికంగా మట్టి తొలకం నిలిపివేత.



**నేలకొండపల్లి, జూలై 12 ప్రజా జ్యోతి:** మట్టి తొలకం పై రెండు వర్గాలు బలప్రదర్శకు తలపడ్డాయి. ఆ భూమి మాదంటే మాదని...ఇరువర్గాల వారు ఘర్షణ కు దిగారు. వివాదం తారా స్థాయికి చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని ఇరు వర్గాల వారిని స్టేషన్ కు తీసుకెళ్లారు. వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం శివారు లో ఉన్న గుట్ట (కోరటేన్) వద్ద గత మూడు రోజుల నుంచి మట్టి ని జెసీబీల ద్వారా తరలిస్తున్నారు. శనివారం మట్టి తొలే భూమి తమదని.. కాదు తమదని ఇరువురు రైతులు ఘర్షణ కు దిగారు. మట్టి తరలింపు ను ఓ వర్గం అడ్డుకున్నారు. రెండు వర్గాల కు చెందిన వారు గుట్ట మట్టి వద్దకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆరుపులు, కేకల నడుమ వివాదం తారా స్థాయి కి చేరింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలం కు చేరుకుని ఇరువర్గాల తో చర్చించి... వారి వద్ద ఉన్న డాక్యూమెంట్స్ తీసుకుని స్టేషన్ కు రావాలని సూచించారు. ఈ మేరకు ఇరువర్గాల వారు పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఇరువురి వాదనలు వినిపించారు. మట్టి తొలే భూమి హద్దులు తేలే వరకు ఎవరూ తొలకాలు చేపట్టవద్దని అధికారులు సూచించారు. ఈ వివాదంకు ప్రధాన కారణం మైనింగ్ అధికారులు...మట్టి తొలకాలకు ఎలాంటి అనుమతులు లేనప్పుడు తొలకాలను ఎలా అవకాశం ఇచ్చారు. దీంతో ఇరువర్గాల మధ్య చిచ్చు పెట్టారు. కాగా ఇది ఇలా ఉండగా...పెద్ద మొత్తంలో మట్టి ని తరలిస్తుండటంతో స్థానికులు మైనింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. మైనింగ్ అధికారుల తీరు పై పలు విమర్శలు వినవస్తున్నాయి. కొరటేన్ గుట్ట మట్టి తొలకాల పై మైనింగ్ ఏడీ ని వివరణ కోరగా...ఎవరికి ఎలాంటి అనమతులు ఇవ్వలేదని...విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు చొరవ తీసుకుని గుట్ట మట్టి వ్యవహారం పై స్పందించకుంటే ఉద్రికత్త పరిస్థితులు నెలకొనే అవకాశం ఉందని తెలుస్తుంది.

# 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 21 మంది భూ భారతి ఆపరేటర్ల బదిలీ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టి రెవెన్యూ శాఖ ప్రక్షాళన దిశగా చర్యలు చేపట్టారు. రెవెన్యూ శాఖ పరిధిలో ఒకే చోట చాలా కాలం నుండి పనిచేస్తున్న 14 మంది కంప్యూటర్ ఆపరేటర్లను, 21 మంది భూ భారతి ఆపరేటర్లను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించేందుకు గాను ఎన్నో ఏళ్లుగా ఒకే చోట పని చేస్తున్న వారిని బదిలీ చేస్తూ కలెక్టర్ నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ శాఖలో సిసిఎల్ఏ పరిధిలో టైపిస్ట్ కం కంప్యూటర్ ఆపరేటర్లు,భూభారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న సిబ్బందిని బదిలీ చేసి రిలీవింగ్, జాయినింగ్ కు అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత మండలాల తహసిల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు.పాలనలో జవాబుదారీతనం,పూర్తి పారదర్శకత దిశగా చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు.అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖలో అన్ని స్థాయిల అధికారులు, సిబ్బంది విధుల్లో అవినీతికి ఆస్కారం లేకుండా, ప్రజలకు న్యాయం చేకూర్చాలనే నిబద్ధతతో నిర్వర్తించాలని కలెక్టర్ అన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలల పని వేళలు మార్చాలి...!

- టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు: షేక్ రంజాన్

**పెనుబల్లి, జూలై 12 (ప్రజాజ్యోతి ):** టిఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు షేక్ రంజాన్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి వివి రామారావు సహకారంతో శనివారం పెనుబల్లి మండలంలోని వివిధ రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులను యూనియన్ సభ్యులుగా చేర్చుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి జిల్లా అధ్యక్షుడు రంజాన్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలు వివిధ రకాల సొసైటీల క్రింద పని చేయటం వలన రోజు రోజుకు సమస్యలు పెరుగుతున్నాయని ముఖ్యంగా వారి యొక్క పాఠశాల సమయములు విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉన్నాయని ఉదయం 8 గంటలకి పాఠశాల కార్యక్రమాలు ప్రారంభించడం వలన విద్యార్థులు చాలా తక్కువ సమయంలోనే తయారై పాఠశాలలకు రావడం చాలా ఇబ్బందికరంగా ఉంటుందని, అలాగే 7:30 కి అల్పాహారం తీసుకున్న విద్యార్థులు ఒకటిన్నర తర్వాత లంచ్ తీసుకుంటున్నారని దీని వలన చివరి పిరియడ్లలో పాఠ్యాంశాలపై శ్రద్ధ చూపడం లేదని కనుక ఇటువంటి ఇబ్బందులను తొలగించడానికి పాఠశాల పని వేళలు 9 గంటల నుంచి ప్రారంభమయ్యేలా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే వార్డెన్ పోస్టు మరియు కేర్ టేకర్ పోస్టులను మంజూరు చేసినట్లయితే ఉపాధ్యాయులు పై ఉన్నటువంటి పని భారం తక్కువ అవుతుంది. సరైన వసతి సదుపాయం లేకపోవడం వలన అనేకమంది మహిళా ఉపాధ్యాయులు రాత్రివేళలో స్వస్థలానికి చేరుకునేందుకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఈ సమస్యలను వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా కృషి చేస్తామని తెలియజేశారు. గురుకుల మరియు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా ప్రతినెల మొదటి తారీకున వేతనాలు చెల్లించాలని, ఉద్యోగ ఆరోగ్య పథకం వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాం డ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనాన్ని వెంటనే చెల్లిం చాలని, మరియు మినిమం బేసిక్ పే వర్తింపచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న అన్ని బిల్లులు వెంటనే చెల్లించాలని, ఐదు డిఏలను మంజూరు చేయాలని, నూతన పిఆర్సి ని వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెనుబల్లి మండల అధ్యక్షులు జి వీరస్వామి, ప్రధా న కార్యదర్శి కోప్పుల శ్రీనివాసరావు, మండల కార్యదర్శి జి హనుమంతు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# ప్రశ్నించే గొంతుక కమ్యూనిజం, కమ్యూనిజానికి మరణం లేదు

- ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజాన్ని ప్రజలు కోరుకుంటున్నారు
- మానవ మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుంది
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కునంనేని సాంబశివరావు




**తిరుమలాయపాలెం, జూలై 12, ప్రజా జ్యోతి :** ప్రశ్నించే గొంతుక కమ్యూనిజం, కమ్యూనిజానికి మరణం లేదు ప్రపంచ వ్యాప్తంగా కమ్యూనిజాన్ని ప్రజలు కోరుకుంటున్నారు సృష్టిలో మానవ మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుందని కమ్యూనిజానికి అంతం లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కునంనేని సాంబశివరావు అన్నారు. సుమారు వంద సంవత్సరాల క్రితం ఉత్తర ప్రదేశ్లోని కాన్ పూర్ లో 1924లో పురుడు పోసుకున్న కమ్యూనిజం వంద సంవత్సరాలు గడుస్తున్న సజీవంగా పేద ప్రజల పక్షాన పోరాడుతూ పాలకులకు, ప్రభుత్వాలకు కనువిప్పు కలిగిస్తూ ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ అని ఆయన అన్నారు. మండల పరిధిలోని కొక్కిరేణి గ్రామంలో జరిగిన సిపిఐ పార్టీ తిరుమలాయపాలెం మండల 7వ మహాసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మొదట పార్టీ జెండాను ఆవిష్కరించి, సీనియర్ నాయకులు స్వాతంత్ర సమరయోధులు సాయుధ తెలంగాణ పోరాట యోధులు చావా వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం జరిగిన మండల మహాసభలో సిపిఐ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దంతాల బాలరాజు అధ్యక్షతలో ఆయన మాట్లాడుతూ ఈ సృష్టిలో మానవ మనుగడ ఉన్నంతవరకు కమ్యూనిజం సజీవంగా ఉంటుందని కమ్యూనిజానికి అంతం లేదని ప్రపంచ దేశాల్లో వందల సంవత్సరాలు సజీవంగా ఉన్న పార్టీ కమ్యూనిజం అని కమ్యూనిజం భావాలు కలిగిన వ్యక్తి తుది శ్వాస వరకు కమ్యూనిజం కోసం పోరాడుతాడని ఆయన అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజాన్ని ప్రజలు కోరుకుంటున్నారని ప్రశ్నించే గొంతుక కమ్యూనిజం అని ఆయన తెలిపారు. బూర్జువ పార్టీలు ఎంత తొందరగా పుట్టుకొస్తాయో అంతే తొందరగా అంతరించిపోతాయని భారత దేశంలో ఎన్నో పార్టీలు పుట్టుకొచ్చిన అన్ని పార్టీలు అంతరించి పోయిన నిలకడగా ఉంది కమ్యూనిజం అని అన్నారు. ఈ ప్రాంతంలో కొక్కిరేణి గ్రామానికి చెందిన చావా వెంకటేశ్వరరావు సాయుధ తెలంగాణ పోరాటంలో విరోచితంగా పోరాడి పేద ప్రజల పక్షాన నిలబడి దొరలాధీనంలో ఉన్న వందల ఎకరాల భూములను పేదలకు పంచిన ఘనత ఆయనకు ఉంటుందని, పేద ప్రజల ఆశయ సాధన కోసం ఆయన ఎంతో కృషి చేశారని, భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం, ఆయన ఎంతో పోరాడి దున్నేవాడికి భూమి కావాలని పోరాడి తుది శ్వాస వరకు నమ్మిన సిద్ధాంతం కోసం పోరాడారు అని ఆయన అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. తిరుమలాయపాలెం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన కమిటీ 30 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా బత్తుల రాధా కృష్ణ, సహాయ కార్యదర్శిగా చీమ రామ కృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మహమ్మద్ మౌలానా, జిల్లా కమిటీ సమితి సభ్యులు దండి సురేష్, పగిళ్ల వీరభద్రం, దంతాల బాలరాజు, బత్తుల రాధాకృష్ణ, చావా వెంకట్రావు, సోమనపల్లి కమలమ్మ, చీమ రామ కృష్ణ, మల్లేపల్లి జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# రోజు క్యారెట్ తినడం వల్ల కలిగే ఈ ఆరోగ్య ప్రయోజనాలు

*క్యారెట్.. అన్ని సీజన్లలో లభించే వెజిటేబుల్ ఇది. చాలామంది దీన్ని పచ్చిగా తినేందుకే ఇష్టపడతారు. కొందరు జ్యూస్ చేసుకుని మరీ తాగేస్తుం టారు. బిర్యానీ నుంచి సూప్స్, సలాడ్ లు వరకు ప్రతి ఒక్కదానిలో క్యారెట్ ఉంటేనే అందమూ రుచి. కంటికి ఎంతో మేలు చేసే క్యారె ట్ ను రోజు తింటే.. ఇతర శరీర భాగాలకు కూడా ఎన్నో పోషకాలు అందుతాయి. క్యారెట్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలేమిటో చూసేద్దామా!*

- క్యారెట్ లో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్లు, ఫైబర్ లు పుష్కలంగా ఉన్నాయి.
- క్యారెట్ లో విటమిన్-A అధికంగా ఉంటుంది. దీనివల్ల కంటి చూపు మెరుగవుతుంది.
- క్యారెట్ లో విటమిన్-C కూడా ఉంటుంది.
- క్యారెట్ లోని ఫ్లావనాయిడ్ కాంపౌండ్స్ చర్మాన్ని, ఊపిరి తిత్తులకు రక్షణ కల్పిస్తాయి.
- క్యారెట్ లోని సోడియం రక్తపోటును నియంత్రిస్తుంది.
- క్యారెట్ ను రోజు తీసుకుంటే బీపీ నియంత్రణలో ఉంటుంది.
- క్యారెట్ లో ఉండే ఫాల్కరినల్ అనే యాంటీ ఆక్సిడెంట్ క్యాన్సర్ పై పోరాడేందుకు ఉపయోగపడుతుంది.
- క్యారెట్ లో ఉండే ఫోలిక్ యాసిడ్, పిరిడాక్సిన్, థయామిన్ వంటివి విటమిన్లు జీవక్రియను క్రమంగా ఉంచుతాయి.
- కాలేయంలో కొవ్వులు పేరుకుపోకుండా క్యారెట్ ఉపయోగపడుతుంది.
- దంతాలు, చిగుళ్లకు క్యారెట్ మేలు చేస్తుంది.
- క్యారెట్ లో కాల్షియం, కాపర్, పొటాషియం, మాంగనీస్, ఫాస్ఫరస్ వంటి మినరల్స్ కూడా ఉంటాయి.



- క్యారెట్ రోజు తింటే.. లివర్ క్యాన్సర్, లంగ్ క్యాన్సర్, కోలన్ క్యాన్సర్ ముప్పు ఉండదు.
- క్యారెట్ చర్మాన్ని ప్రకాశవంతంగా మెరిసేలా చేస్తుంది.
- విటమిన్-ఎ లోపం వల్ల చర్మం, జుట్టు పొడిబారుతాయి. రోజు క్యారెట్ తింటే ఆ సమస్యలు దరిచేరవు.
- క్యారెట్ లో ఉండే అత్యధిక కెరోటినాయిడ్స్, ఆల్ఫా కెరోటిన్, లూటిన్ లు గుండె వ్యాధులను నివారిస్తుంది.
- క్యారెట్ లోని యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్-A శరీరంలోని విషతుల్యాలను బయటకు పంపిస్తాయి.